సాక్షి
యాదాద్రి భువనగిరి
శుక్రవారం । 27 । జనవరి । 2023



యాదాద్రిలో భక్తుల సందడి

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామిని గురువారం 30వేల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారు. - 10లో



రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు

చెర్వుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభంకానున్నాయి. - 10లో

గరిష్టం/కనిష్టం
31°/16°

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది
రాత్రిపూట చలి ఎక్కువగా ఉంటుంది.

న్యూస్‌రీల్

మెట్లబావిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం



మెట్లబావిని సందర్శిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో గల పురాతన మెట్లబావిని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం సందర్శించారు. బావి పరిసరాలను పరిశీలించారు. మెట్లమార్గం ద్వారా బావిలోకి దిగారు. అలనాటి కట్టడాలను వీక్షించారు. మెట్లబావిని మరింతగా అభివృద్ధి చేసి ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బండమీది మల్లేష్, లింగస్వామి, నాయకులు పాశం సంజయ్ బాబు, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, వల్లందాసు సతీష్, బత్తుల స్వామి, గంగరాములు, బీమగోని మల్లేష్, కట్కూరి కిరణ్ ఉన్నారు.

నేటి నుంచి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ

భువనగిరి : ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు అన్ని కేటగిరీల్లో ఖాళీలు, పదోన్నతికి అర్హులైన స్కూల్ అసిస్టెంట్లు, సీనియారిటీ జాబితాను గురువారం వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన హార్డ్ కాపీలను దరఖాస్తుదారులకు అందజేయనున్నారు.

రక్షణరంగంలో అపారంగా ఉపాధి అవకాశాలు



నగదు అందజేస్తున్న ఐపీఎస్ రాజు

బొమ్మలరామారం : రక్షణ రంగంలో యువత పాత్ర ఎంతో కీలకమని మేఘాలయ రాష్ట్ర ఏడీజీ, ఆ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ జీహెచ్‌పీ రాజు అన్నారు. బొమ్మలరామారం మండలంలోని యావాపూర్‌లో గల యువ డిఫెన్సీ అకాడమీలో గురువారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, యువత పట్టుదలతో ముందుకెళ్తే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదన్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి కన్నవారికి, ఉన్నఊరికి పేరు తేవాలని ఆకాంక్షించారు. యువ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధిస్తే రూ.50 వేల నగదుతోపాటు, గోల్డ్ మెడల్ తన సొంత డబ్బులతో అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువ కళాశాల సీఎండీ పి.వి రావు, డైరెక్టర్ ఎస్.భాస్కర్, ప్రిన్సిపాల్ శాంతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆర్‌ఎంగా శ్రీదేవి

నల్లగొండ రూరల్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్టీసీ ఆర్‌ఎంగా శ్రీదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన వర ప్రసాద్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు. ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహించిన శ్రీదేవి నల్లగొండ ఆర్‌ఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు, ఉద్యోగుల సంక్షేమానికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఆచార్యులు

యాదగిరిగుట్ట : వసంత పంచమిని పురస్కరించుకొని యాదగిరిగుట్టలోని యాదగిరిపల్లి శ్రీలక్ష్మీ హయగ్రీవస్వామి ఆలయం, వేద పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. 250 మందికి పైగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యాభివృద్ధి కోసం నాలుకపై బీజ అక్షరాలు రాయడం రాసినట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. అంతకు స్వామివారికి అభిషేకం, హోమాది పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీనృసింహ గాయత్రి వేద విద్యా పరిషత్, గాయత్రి ఎడ్యుకేషనల్ ట్రస్టు నిర్వాహకులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ప్రగతి



కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, చిత్రంలో డీసీపీ నారాయణరెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

- 2,631 కుటుంబాలకు రైతుబీమా
- పంచాయతీలు, మున్సిపాలిటీలకు దండిగా నిధులు
- డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక
- ధరణిలో 51,800 దరఖాస్తులు పరిష్కారం
- 'స్నేహిత' తో బాలికల్లో చైతన్యం
- మహిళల్లో తగ్గిన రక్తహీనత
- జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ పమేలా సత్పతి



పరేడ్ నిర్వహిస్తున్న పోలీసులు

సాక్షి, యాదాద్రి : 'అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో జిల్లా ప్రగతి పథంలో పయనిస్తోంది. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేస్తున్నాం. వీటితో పాటు స్నేహిత వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచాం జిల్లాను మరింత పురోగతిలో నడిపించడమే లక్ష్యం' అని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం 74వ గణతంత్ర వేడుకలను కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

విజయవంతంగా 'స్నేహిత'

బాలికల భద్రత, వేధింపులు, సామాజిక రుగ్మతలను అధిగవిుంచడం, తమనుతాము కాపాడుకోవడం, సైబర్ నేరాలబారిన పడకుండా ఉండడం వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తెచ్చేందుకు రాష్ట్రంలోనే యాదాద్రి జిల్లాలో వినూత్నంగా 'స్నేహిత' పేరుతో చేపట్టిన కార్యక్రమం విజయవంతమైంది. ఇదే స్ఫూర్తితో రెండో విడత ప్రారంభించినట్లు చెప్పారు. ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 144 పాఠశాలల్లో 7, 500 మంది విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు. పాఠశాలల్లో 'బుధవారం బోధన' ద్వారా రీడింగ్, స్పెల్లింగ్, న్యూమరసీ, న్యూట్రీషన్ వంటి అంశాలపై విద్యార్థుల్లో గుణాత్మకత పెంపొందిస్తున్నామని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభలు నిర్వహిస్తున్నామన్నారు.గర్భిణులు, పుట్టిన బిడ్డలకు పౌష్టికాహార లోపం లేకుండా చూడడమే లక్ష్యం అన్నారు. మహిళల్లో రక్తహీనత తగ్గించడానికి తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిచ్చాయని, 2022 అక్టోబర్‌లో 70 శాతం ఉన్న రక్తహీనత 40 శాతానికి తగ్గిందన్నారు. బరు తక్కువ ఉన్న చిన్నారులను సాధారణ స్థితికి తీసుకు వచ్చామన్నారు.

పంచాయతీలు, మున్సిపాలిటీలకు నిధులు

15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.7.8 కోట్లు, రాష్ట్ర ఆర్థిక సంఘం, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ. 31 కోట్లు గ్రామ పంచాయతీలకు విడుదల చేసినట్లు చెప్పారు. మున్సిపాలిటీల్లో పట్టణ ప్రగతికి గ్రీన్ బడ్జెట్ నిధులు రూ.4.63 కోట్లు మంజూరు కాగా రూ. 2.93 కోట్లు ఖర్చు చేసినట్లు స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ పనులు నిర్మాణ దశలో ఉన్నట్లు తెలిపారు. 57 తెలంగాణ క్రీడాప్రాంగణాలకు 13 పూర్తయ్యాయన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు 1,158 పూర్తయాయని, లబ్ది దారుల ఎంపిక ప్రారంభించినట్లు వివరించారు. 37బృందాల ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నేతన్నకు చేయూత పథకం ద్వారా 5,387 మంది కార్మికులకు రూ.18 51 కోట్లు ఆర్థిక సహా యం, చేనేతమిత్ర ద్వారా 16,901 కార్మికులకు నూలు సబ్సిడీ రూ.10.96 కోట్లు విడుదల చేశామని వివరించారు. సంసద్ ఆదర్శ్ గ్రామీణ యోజనలో కొలనుపాక, వడపర్తికి కేంద్ర ప్రభుత్వం ర్యాంకులు ఇచ్చిందన్నారు.



స్టాల్‌లో వస్తువులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, కలెక్టర్, అదనపు కలెక్టర్ తదితరులు

2,631 రైతు కుటుంబాలకు బీమా

జిల్లాలో ఇప్పటివరకు 2,631 మంది రైతులు మరణించగా రైతుబీమా కింద బాధిత కుటుంబాలకు రూ.131.55 కోట్లు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా 12వ విడతలో 67, 549 మంది రైతుల ఖాతాల్లో రూ.13.50 కోట్లు జమచేసినట్లు వెల్లడించారు. 563 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతున్నట్లు వివరించారు.

చెక్‌డ్యాంలకు రూ.36.60 కోట్లు

387 చెరువుల కింద 69,136 ఎకరాల ఆయకట్టు ఉందని, పది చెక్‌డ్యాంల నిర్మాణానికి రూ.36.60 కోట్లతో అనుమతులు ఇచ్చామని, ఇందులో ఐదు పూర్తయినట్లు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ప్యాకేజీ-15 పనులు 67 శాతం, ప్యాకేజీ-16 పనులు 58 శాతం పూర్తయినట్లు చెప్పారు.

దళితబంధు యూనిట్లు..

సీఎం కేసీఆర్ దత్తత గ్రామం వాసాలమర్రిలో దళిత బంధు పథకం కింద 75 దళిత కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున రూ.7.50 కోట్లు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. దీంతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 చొప్పున 38 కుటుంబాలకు రూ. 33.80 కోట్లతో యూనిట్లు సమకూర్చినట్లు వెల్లడించారు. యాదాద్రి క్షేత్రాన్ని సీఎం కేసీఆర్ పునఃప్రారంభించారని, ధరణిలో 53,252 దరఖాస్తులు రాగా 51,800 పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖరెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, డీసీపీ నారాయణరెడ్డి, ఆర్డీఓ భూపాల్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, జిల్లా గ్రంథాయల సంస్థ చైర్మన్ అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీ వైస్ చైర్మన్ బీకునాయక్, జెడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ డాక్టర్ నగేష్, ఏసీపీ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆస్తుల పంపిణీ

మహిళా సమాఖ్యకు రూ.274.50 కోట్లు,వీధి వ్యాపారులకు రూ.6.19 కోట్ల బ్యాంకు రుణాల చెక్కులు అందజేశారు. కులాంతర వివాహ ప్రోత్సాహకం కింద ఇద్దరికి రూ. 2.50 లక్షల చొప్పున చెక్కులు ఇచ్చారు. వివిధ శాఖల స్టాళ్లు ఆకట్టుకున్నాయి. అలాగే స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు 8లో

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

- డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



హాథ్‌సే హాథ్ జోడో యాత్ర నిర్వహిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులు

భువనగిరిటౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యాయని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. గురువారం భువనగిరి పట్టణంలో హాథ్‌సే హాథ్ జోడో యాత్రను ప్రారంభించి మాట్లాడారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందని ఆరోపించారు. ప్రజలందరినీ ఏకం చేయడమే హాత్ సే హాత్ జోడో యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి కార్యకర్త తమ వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రైతులు, యువకులు, కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలన్నారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ మాట్లాడుతూ ప్రతి వార్డులో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, పీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్, పట్టణ శాఖ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ, నాయకులు సోమయ్య, మజహార్, గుమిడెల్లి రమేష్, తంగళ్ళపల్లి శ్రీవాణి, సలావుద్దీన్, అవైస్‌చిస్తీ, కౌన్సిలర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే వేడుకల నుంచి వెళ్లిపోయిన జెడ్పీ వైస్ చైర్మన్

సాక్షి, యాదాద్రి : గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీ వైస్‌చైర్మన్ బీకునాయక్ మధ్యలోనే వెళ్లిపోయారు. గ్యాలరీలో కూర్చున్న ఆయనను వేదికపైకి పిలువలేదు. కలెక్టర్ ప్రసంగం అనంతరం గుర్తించిన అధికారులు.. జెడ్పీ వైస్ చైర్మన్ వద్దకు వెళ్లి వేదికపైకి రావాలని కోరగా అందుకు ఆయన నిరాకరించారు. అప్పటికే కార్యక్రమం పూర్తి కావొచ్చింది. ఆయన అక్కడినుంచి వెళ్లిపోయారు.



గ్యాలరీలో కూర్చున్న వైస్ చైర్మన్ బీకునాయక్

భువనగిరి డీసీపీగా రాజేశ్‌చంద్ర

- శంషాబాద్‌కు బదిలీ అయిన నారాయణరెడ్డి
- రేపు బాధ్యతలు స్వీకరించనున్న నూతన డీసీపీ



ఎం.రాజేశ్‌చంద్ర

సాక్షి, యాదాద్రి : యాదాద్రి భువనగిరి జోన్ నూతన డీసీపీగా ఐపీఎస్ అధికారి ఎం.రాజేశ్‌చంద్ర నియమితులయ్యారు. ఇక్కడ పని చేస్తున్న కె.నారాయణరెడ్డి శంషాబాద్ డీసీపీగా బదిలీపై వెళ్లారు. హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీగా ఉన్న రాజేశ్‌చంద్రను భువనగిరి జోన్‌కు బదిలీ చేశారు. నారాయణరెడ్డి శుక్రవారం విధుల నుంచి రిలీవ్ కానున్నారు. ఆయన మూడు సంవత్సరాల పది నెలల 15 రోజుల పాటు ఇక్కడ విధులు నిర్వహించారు. ఇదిలా ఉండగా నూతన డీసీపీ శనివారం విధుల్లో చేరే అవకాశం ఉంది.

జిల్లా ప్రజలు ఎంతో సహకరించారు

బదిలీపై వెళ్తున్న సందర్భంగా డీసీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలు చాలా మంచివారని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ఎంతో సహకరించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు వివిధ సందర్భాల్లో వచ్చారని, ఆయన పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా విధులు నిర్వహించడం సంతృప్తినిచ్చిందన్నారు. కరోనా సమయంలో 100 గ్రామాలకు పైగా తిరిగి ప్రజలతో మమేకం అయినట్లు గుర్తు చేశారు. ప్రజల విపత్కర పరిస్థితుల్లో ఉన్న ఆ సమయంలో వారికి అండగా నిలువడం ఎంతో అనుభూతినిచ్చిందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టులు, ప్రజల సహకారం మరువలేనిదన్నారు.

క్రీడా నిలయాలుగా మారాలి

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులుగౌడ్, విప్ సునీత



బహుమతి ప్రదానం చేస్తున్న ఆంజనేయులుగౌడ్, గొంగిడి సునీత, గొంగిడి మహేందర్‌రెడ్డి తదితరులు

యాదగిరిగుట్ట రూరల్ : గ్రామాలు క్రీడా నిలయాలుగా మారాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఈడిగ ఆంజనేయులు గౌడ్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో మహేంద్ర యుసేన ఆధ్వర్యంలో నర్వహించిన రాష్ట్రస్థాయి గ్రేస్‌బాల్ క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పునాదుల నుంచి క్రీడలు పుట్టాయని, ఆటలైనా, పాఠలైనా పదిమంది మాట్లాడితేనే ఇతరులకు తెలుస్తాయన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం ఆటలతోనే సాధ్యపడుతుందన్నారు. యువత గ్రామాల్లోని క్రీడాప్రాంగణాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు చేయూతనందిస్తామని తెలిపారు. కాగా ఫైనల్‌లో గజ్వేల్, యాదగిరిగుట్ట తలపడగా గజ్వేల్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, టీఆర్‌ఎస్‌కేవీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తుంగ బాలు, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేపాక స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, కేసరి యూత్ అధ్యక్షుడు రేగు బాల్‌నర్సయ్య, ఆర్గనైజర్‌లు కానుగు రాజీవ్ గౌడ్, నరేష్, గోపి, నాగరాజు, రాజు, మహేంద్ర యువసేన అధ్యక్షుడు ఎండీ అజ్జు, జనరల్ సెక్రెటరీ యడపల్లి మహేష్, కానుగు బొట్టు రాజు గౌడ్, లక్ష్మణ్, రవీందర్, మహేష్, వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

స్టేడియాల్లో మెరుగైన వసతులు

ఆలేరురూరల్ : పట్టణంలోని ఇండోర్ స్టేడియాన్ని గురువారం రాష్ట్ర స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ ఈడిగ ఆంజనేయులుగౌడ్ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతతో కలిసి సందర్శించారు. స్టేడియాల్లో మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఆలేరులోని ఇండోర్ స్టేడియాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. స్టేడియంలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా అధికారికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారిధనుంజయ్య, కౌన్సిలర్ కందుల శ్రీకాంత్, బీసు కృష్ణంరాజు, వెంకటేష్, సంతోష్, రమణారెడ్డి, లింగం, బాలరాజు పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ ఉర్సు ప్రారంభం

- ఉల్సాతో మరూ అయిన ఉత్సవాలు
- బాబాల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- నేడు గంధం ఊరేగింపు
- హాజరుకానున్న మంత్రులు మహమూద్ అలీ, జగదీశ్‌రెడ్డి, ఇతర ప్రముఖులు



దర్గాకు గంధం, దట్టీలు తీసుకెళ్తున్న ముజావర్, నిర్వాహకులు

పాలకవీడు: మత సామరస్యానికి ప్రతీక అయిన పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గా ఉర్సు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. గుసుల్ షరీఫ్ (ఉల్సా)తో తొలి ఘట్టం మొదలైంది. మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు దర్గాలోని సైదులుబాబా సమాధులను శుభ్రంచేసి సూర్యోదయానికి ముందే గంధం, నూతన వస్త్రాలు(దట్టీలు), పూలదండలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన హజ్రత్ సయ్యద్ మొహినుద్దీన్ షహీద్(రహ్మతుల్లా అలైహి), హజ్రత్ సయ్యద్ జాన్‌పాక్ షహీద్(రహ్మతుల్లా అలైహి) సమాధులకు గంధం, నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బాబా సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి బాబాకు నైవేద్యం సమర్పించారు. అనంతరం దర్గా సమీపంలోని నాగేంద్రుని పుట్ట వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పక్కీరుల బృందం ఖవ్వాలీ నిర్వహిస్తూ ముస్లిం సంప్రదాయ పద్ధతిలో భజనలు, పాటలు ఆలపించారు. శుక్రవారం నిర్వహించే గంధం ఊరేగింపు సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు రానున్నందున ఇబ్బందులు కలగకుండా ఆరోగ్య, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, ఆర్టీసీ, పోలీస్ వారు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట, మిర్యాలగూడ, కోదాడ ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు.



బాబా సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగిస్తున్న మహిళలు, చిన్నారులు

నేడు అశ్వంపై గంధం ఊరేగింపు

ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే ప్రధాన ఘట్టం గంధం ఊరేగింపు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి మహమూద్‌అలీ, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఇతర ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉన్నట్టు దర్గా నిర్వాహకులు తెలిపారు. గంధం ఊరేగింపునకు వేలాదిగా భక్త జనం తరలిరానున్నారు. డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో 330 మంది పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ నుంచి తీసుకొచ్చిన పవిత్ర గంధాన్ని దర్గా సమీపంలోని సందల్‌ఖానాలో ఉంచుతారు. శుక్రవారం ఉదయం ప్రత్యేకంగా అలంకరించిన అశ్వంపై జాన్‌పహాడ్, చెరువుతండా, కల్మేట్‌తండా పుర వీధుల్లో ఊరేగించి తిరిగి ఒంటిగంటకు దర్గా వద్దకు చేర్చుతారు. ఆ సమయంలో పవిత్ర గంధాన్ని తాకేందుకు భక్తుల మధ్య తొక్కిసలాట చోటుచేసుకునే అవకాశం ఉండటంతో పోలీసులు, రోప్ పార్టీల సాయంతో అన్నివైపులా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

క్లుప్తంగా

లక్ష్మీనరసింహులకు నిత్యకల్యాణం



నిత్యకల్యాణం నిర్వహిస్తున్న ఆచార్యులు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం నిత్యకల్యాణ వేడుక ఆచార్యులు సంప్రదాయంగా జరిపించారు. వేకువజామునే ప్రధానాలయాన్ని తెరిచిన ఆచార్యులు శ్రీస్వామి వారికి సుప్రభాతం, ఆరాధన, స్వయంభూలకు నిజాభిషేకం నిర్వహించి, తులసీ దళాలతో అర్చించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఇక ప్రధానాలయం ముఖ మండపం లోని ఉత్సవ మూర్తుల వద్ద సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం పూజల్లో భక్తులు పాల్గొన్నారు. ఆలయ మండపంలో శ్రీసుదర్శన నారసింహహోమం, గజవాహనసేవ, నిత్య కల్యాణం, బ్రహ్మోత్సవం వంటి పూజలు చేపట్టారు. సాయంత్రం జోడు సేవోత్సవం, సహస్రనామార్చన వంటి పూజలను జరిపించారు. రాత్రి శయనోత్సవం నిర్వహించి ఆలయాన్ని ద్వార బంధనం చేశారు.

గోశాలలో పూజలు

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బహదూర్‌పేటలో సారబుడ్ల సావిత్రమ్మ–లక్ష్మారెడ్డి గోశాలలో గురువారం గోశాల వ్యవస్థాపక అధ్యక్షురాలు జి.మాధవి, ఉమారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోశాలలో వేదపండితులు శేషగిరిరావు నేతృత్వంలో గరుక స్తంభాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో గోశాల కమిటీ సభ్యులు డాక్టర్ గోవిందరాజులు, కల్యాణ్‌రెడ్డి, జంపాల దశరథ, వట్టిపల్లి సిద్ధిమల్లయ్య, జంపాల శ్రీనివాస్, నరేష్, బాలయ్య, వస్పరి స్వామి, బాలయ్య, బాలరాజు, సంపత్, వెంకటేష్, భిక్షపతి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు

జిల్లా వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తూ ఉత్తమ సేవలందించిన అధికారులకు, సిబ్బందికి కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ ప్రశంసపత్రాలు, అవార్డులు అందజేశారు. అదే విధంగా స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు.



కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న అదనపు కలెక్టర్ దీపక్‌తివారీ



కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



వెంకట్‌రెడ్డి, ఏసీపీ భువనగిరి | సైదులు, ట్రాఫిక్ ఏసీపీ | రామకృష్ణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ | ఆర్.సునంద, జిల్లా పంచాయతీ అధికారి



కె.ధనంజనేయులు, యువజన క్రీడల అధికారి | జి.శ్యాంసుందర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి | ఎం.ఉపేందర్, డీఏఓ, ఆర్డీఓ, భువనగిరి | కె.నాగలక్ష్మి, సూపరింటెండెంట్ | జగన్‌మోహన్‌ప్రసాద్, డీటీ, ఆర్డీఓ, భువనగిరి | పి.నవీన్‌కుమార్, అసిస్టెంట్ ఆర్‌ఐ | వి.క్రాంతికుమార్, టెక్నికల్ మేనేజర్, ఆర్డీఓ | పి.రమేష్, అటెండర్, ఆర్డీఓ, భువనగిరి | కె.రవీందర్‌రెడ్డి, జెడ్పీ జూనియర్ అసిస్టెంట్ | వీరస్వామి, ఎంపీడీఓ, మోటకొండూర్ | టి.నాగిరెడ్డి, అడిషనల్ రూరల్ డెవలప్‌మెంట్



వి.కృష్ణమూర్తి, అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ | హెచ్.రాఘవేందర్, ఎస్‌ఐ, భువనగిరి రూరల్ | డి.అశోక్, ఎస్‌ఐ భువనగిరి ఉమెన్స్ పీఎస్ | పి.ప్రతాప్, పీసీ, బీబీనగర్ | ఎన్.ప్రదీప్, హెచ్‌సీ, తుర్కపల్లి | కె.శివశంకర్, ఇన్‌స్పెక్టర్, యాదాద్రి ట్రాఫిక్ పీఎస్ | బి.సురేష్, పీసీ భువనగిరి ట్రాఫిక్ | టి.మాదవయ్య, ఎస్‌ఐ, ఇంటెలిజెన్స్ | జె.బాలమున్నయ్య, హెచ్‌సీ, ఇంటెలిజెన్స్ | వి.గణేష్, పీసీ, ఇంటెలిజెన్స్, రాచకొండ | జి.వినోద్‌కుమార్, పీసీ ఇంటెలిజెన్స్



బి.అరుణకుమారి, ఏఓ, అడ్డగూడురు | ఎన్.ఆంజనేయులు, సివిల్‌సప్లయ్, డీఎం | ఎల్.యశోద, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, చౌటుప్పల్ | వంశీకృష్ణ, మెడికల్ ఆఫీసర్, యాదగిరిగుట్ట | పి.ప్రభాకర్, ఎంపీహెచ్‌ఈఓ | ఎంఏ.సలీం, ఎంపీఓ, ఆలేరు మండలం | పి.రమేష్, పంచాయతీ సెక్రటరి, పిలాయపల్లి | ఆర్.వెంకటమ్మ, డీపీఓ సీనియర్ అసిస్టెంట్ | జిఎస్. జోత్స్న, సీడీపీఓ, మోత్కురు | ఏ.రుహీన్సారాణి, అంగన్‌వాడీ టీచర్ | బీజాని, అంగన్‌వాడీ హెల్పర్, భువనగిరి



కె.వెంకట్‌రెడ్డి, అసిస్టెంట్, రిజిస్టర్ కోఆపరేటివ్ | అండాలు, సెక్టోరియల్ అధికారి, డీఈఓ ఆఫీస్ | ఎం.నరహరి, ఏఎస్ఓ, డీఈఓ ఆఫీస్, | పి.వెంకటేశ్వర్లు, ల్యాబ్ అటెండర్, జూనియర్ కాలేజ | శ్రీధర్‌శర్మ, అర్చకుడు దేవస్థానం, యాదాద్రి | టి.విజయరామారావు, ఆర్‌ఐ, బొమ్మలరామారం | ఎ.లక్ష్మణాచారి, ఆఫీస్ సబార్డినేట్, డీపీఆర్ఓ | భోగ సరస్వతి, వీవర్ టెక్స్‌టైల్ ఆఫీసర్ | కె.అనిత, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ | పి.నర్సయ్య, కండక్టర్, యాదగిరిగుట్ట | కె.శివకుమార్, సాక్షి, ఫొటోగ్రాఫర్

● గణతంత్ర సంబురం





యాదాద్రి కలెక్టరేట్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు



నల్లగొండ కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న జెడ్పీచైర్మన్, ఎమ్మెల్యే



యాదాద్రి కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య సమరయోధుడిని సన్మానిసున్న కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



వివిధ శాఖల స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, భువనగిరి ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి



సూర్యాపేటలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో గెలుపొందిన ఎస్పీ టీంకు బహుమతి అందజేస్తున్న కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్‌లో సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించిన విద్యార్థినులతో కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్



సూర్యాపేట కలెక్టరేట్‌లో సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు



పల్లె ప్రగతి స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

ప్రతికార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



యాత్ర నిర్వహిస్తున్న బీర్ల అయిలయ్య తదితరులు

యాదగిరిగుట్ట : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతికార్యకర్త సైనికుడిలా పని చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు పట్టణంలో గురువారం హాథ్ సే హాథ్ అభియాన్ జోడో యాత్రను వైకుంఠద్వారం వద్ద శ్రీలక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎనిమిదేళ్లగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మభ్యపెడుతున్నాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరురూరల్: ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1968–69 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు గురువారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళంలో పాల్గొన్నారు. ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందంగా గడిపారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా రూ.2లక్షల ఆర్థికసాయం అందజేస్తామన్నారు. పూర్వ విద్యార్థి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రచయిత బైరపాక స్వామి రాసిన ఆకలి మంటలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. రచయిత స్వామి ఈ పుస్తకాన్ని ఉపేందర్‌రెడ్డి, సుజాత దంపతులకు అంకితం చేశారు. కార్యక్రమంలో రాంచంద్రారెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మిరెడ్డి, లక్ష్మినర్సయ్య పాల్గొన్నారు.

తల్లిదండ్రులను మించిన దైవం లేదు



ధన్వంతరి హోమం నిర్వహిస్తున్న భక్తులు

తుర్కపల్లి : తల్లిదండ్రులను మించిన దైవం లేదని ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ అధ్యక్షుడు ఆచార్య మానస చెన్నప్ప అన్నారు. గురువారం మండలంలోని ములకలపల్లి గ్రామపరిధిలోని సత్యప్రకాశానంద సేవాశ్రమంలో శ్రీ సత్యప్రకాశానందగిరి స్వాములవారి 19వ పుణ్య ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రణవ పథకారోహణము, ధన్వంతరి హోమం, దైవప్రార్థన, గీతా పారాయణం, శ్రీ విష్ణు సహస్రనామ, హనుమాన్ చాలీసా పారాయణం, మాతృ, పితృ పూజ, శ్రీగురు అష్టోత్తర శత నామార్చన అనంతరం ఆధ్యాత్మిక ఉపన్యాసం నిర్వహించారు. యాదాద్రి భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని డాక్టర్ అంబటి చెన్నకృష్ణయ్య విమల దంపతులు నిర్వహించారు. అనంతరం పలువురు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఇచ్చారు. కార్యక్రమంలో సహజకవి వేదశ్రీ మెరుగు వెంకటదాస్, డాక్టర్ రాధా శ్రీసూర్యప్రకాశానంద, శ్రీసత్యప్రకాశానందగిరిస్వామి, డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ, గుడిగంటల రాములు, నిర్విశేషానంద స్వామి, డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ, గడ్డం నరసింహారెడ్డి, మెరుగు సదానందం, డాక్టర్ అంబటి శ్వేతావినోద్, శ్రీలత విద్యాసాగర్, డాక్టర్ సునీతకరుణాసాగర్, రమాకాంత్‌శర్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హుండీ లెక్కింపు

బీబీనగర్ : మండలంలోని పడమటిసోమారంలోని శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపుతో పాటు కోడె దూడల బహిరంగ వేలాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి గురువారం తెలిపారు.